ఆంధ్రపత్రిక

ఆదివారం అక్టోబరు 23, 1949

సారస్వతానుబంధము

కథానిక:

మానవుడు జయించాడు

చావు అంటే చాలామంది భయపడతారు ఎందుకూ-చచ్చిపోవడమంటే పువ్వుల్లాంటి తమ కోరికలని అనుభవించడాన్ని పోగొట్టుకోవడంగనుక. ఎలాంటి వాళ్లకైనా చావు దప్పదంటారు మన పెద్దలు. కానీ ఇందులో ఓ తమాషా - కొందరు చావంటే అసలు భయపడనే భయపడరు పైగా కోరి తెచ్చుకుంటారు. ఇంకోరకం మనుష్యులుకూడా వున్నారు వీళ్లు సంతోషంగా చావుతో పోరాడి మృత్యువుని జయించి యీభూమీ, ఆకాశం, నక్షత్రాలూ, సూర్య చంద్రులూ వున్నంతకాలం చెక్కు చెదరకుండా వుండిపోతారు—ఈ కథ చూడండి!

ఒకసారి మనిషి చచ్చిపోయాడు. అతడు ముసలివాడుకాదుకూడా-చక్కగా వుంటేపడుచువాడు-పువ్వులాంటి ఆయువకుడుపోతే పువ్వురాలిపోయిన కొక్కలా ఆతని కుటుంబంవాళ్లు ఏడుస్తోంటే, తనకొత్త పువ్వు దొరికిందని మృత్యుదేవత సంతోషంతో అతణ్ణి తన యింటికి తీసుకుపోతున్నాడు. అలా మృత్యువు తన ఇంటికి వెళుతూంటే దారిలో ఒకనది అడ్డంవచ్చింది. మనుష్యులు ఆనదిని దాటేలేరు. కాని పెద్ద శరీరంగలవారు గగనక మృత్యుదేవత తేలికగా నడిచిపోయాడు ఆ నదిలోంచి. పోతూపోతూ తనచేత్తో పురిసెడు నీళ్లుపుచ్చుకొన్నాడు అతనికి తెలియకుండానే చేతిలో పువ్వు ఆనదిలో స్నానం చేసింది నీళ్లతో చేతిలోవుంటే పువ్వుని చూడగానే మృత్యువుకి ప్రాణం చివుక్కుమంది. నది అవతలి గట్టుమీద నుంచి పెద్దపెద్ద అడుగులేసుకుంటూ పోతున్నాడు ఇంటికి ఆదేవత.

అలా పోతూవున్న మృత్యువుకి ఎప్పుడూ తట్టని ఓ చిత్రమైన ఊహతట్టింది ఆ పువ్వుని మనిషినిచేస్తే ,ఎలావుంటాడో? అనిపించింది అతనికి. ఆత డలా అనుకోగానే పువ్వు నవయౌవనుడుగా మారిపోయాడు మృత్యువుకుండె ఎంత పాతకమైనా అముద్దువచ్చే యువకుణ్ణి చూడగానే నీళ్లల్లా జలజలలాడింది నాచల్లని చేతులు ఆ చిన్నవాడిమీద వేయడానికి తన కెంత నిర్దయగలిగిందా అనుకొన్నాడు యువకుడు మృత్యువుని ఆ పాదమస్తకం ఒక్కసారి చూశాడు. ఆభయంకరాకారం చూడలేక తటాలున కళ్లు మూసుకొన్నాడు. కళ్లు తెరచేసరికి మృత్యుదేవత ఎదుట లేదు. ఒక ముసలివాడు ఎదుటవున్నాడు. ఒళ్లంతా ముడతలు,పండిపోయినతలు,నవ్వుతూ తాతలావున్నాడు మృత్యువు తనవంచూసి యువకుడుభయపడ్డాడని మృత్యువు అలా మారిపోయాడు

"ఎవరునువ్వు?" అన్నాడు యువకుడు. 'నేనే-నీతాతను - మృత్యుదేవతను బెదరిపోతావందుకు?' అన్నాడు మృత్యువు యువకుడికిప్పుడు తనెవరో తెలీదు పేరు, వూరు, బ్రతుకు అన్నీ మఱచిపోయాడు. 'నదిలో ఎందుకు పువ్వును ముంచావా?' అనుకొన్నాడు తాతజాలిగామళ్లీ 'తాతా నే నెవరినీ?' అన్నాడు యువకుడు జవజవలాడుతూ, ఆస్వరందీనంగావుంది అంత వయసులోవున్నా మతిలేని వాడిలా వున్నాడు ఆ యువకుడిగొంతు వినగానే తాతకి హృదయం జాలితో నీరైపోయింది 'నువ్వా? మనిషివి నిన్ను మాయింటికి తీసుకుపోతున్నా'అన్నాడు దేవత. 'అవును మనిషినే ,ఇక్కడికెలావచ్చాను?' అన్నాడు యువకుడు 'రాచెబుతాను' అని అతన్ని తనవెంట రమ్మని తాత చెప్పడం ప్రారంభించాడు! నువ్వు జమీందారుల యింటిలో పుట్టావు ఎంతో చదువుకొన్నావు కాని ప్రయోజనం లేకపోయింది-సోదరమానవులు, దేశమూ అంటే ఏమిటో గ్రహించలేకపోయావు. స్వార్థంతో దేశాన్ని మఱచిపోయి క్రూరంగా ప్రవర్తించావు. దేశానికి తీరని ద్రోహం చేశావు. ఇక నేను చచ్చిపోన-శాశ్వతంగా సుఖాలతో ఇలానే ఉంటాను అనుకొని మరిసిపోయావు పరాయివాళ్లు దేశాన్ని పాలిస్తూ ప్రజలను నానాహింసలు పెడుతోంటే, మాతృదేవి శోకంతో పరితపిస్తూంటే నువ్వు కొంచెమైనా ఆలోచించలేదు-కాలం నీదై తేగా-రోజులుమంచుకొచ్చాయి-దేవుని ఆజ్ఞ అయింది-నాచల్లని చేతులతో నిన్ను కౌగలించుకొని ముద్దుపెట్టుకొన్నా-ఇదిగో, మాయింటి కెడుతున్నాం' అన్నాడు మృత్యువు

తాత అలా చెబుతూంటే యువకుడికి ఎంతో ఆశ్చర్యం కలిగింది. అని అన్నీ అతురాలా జరిగిన విషయాలే. ఈతాత ఎప్పుడు చూశాడా అనిపించింది అతనికి- మృత్యువు అనుక్షణమూ మనలను వెంటాడుతూంటాడన్నది నిజమే అన్నమాట అనుకొన్నాడు. అదంతా విన్న తర్వాత 'తాతా! కాళ్లు వొప్పిపెడుతున్నాయి-ఇంక నడవలేను' అన్నాడు. తాత వినిపించుకోకుండా ముందుకు పోతున్నాడు. 'అసలు చచ్చిపోయాక బాధలూ,కష్టాలూ వుండవంటారే-మఱి నాకీబాధ లెలావస్తున్నాయి?' అన్నాడు గట్టిగా మృత్యువు వెనక్కి తిరిగాడు 'నువ్వు మళ్లీ మనిషిగా అవుదామని కోరుతున్నావు అందుకనే నీకు బాధలు కలుగుతున్నాయి పోనీ మళ్లీ పువ్వుగాచేసి చేతులో పెట్టుకుపోతా ఇంటికి' అన్నాడు తాత. ఆ చివరిమాట్ల వినగానే యువకుడికి వళ్లు ఝల్లుమంది' బాబూ! వద్దు 'అని' తాతా! మానవజన్మ గొప్పది సుమా-అందుకే మళ్లీ నాకు మనిషిగా అవాలని వుంది అన్నాడు యువకుడు. మృత్యువుకి జాలికలిగింది. 'నీకెందుకాకోరిక కలిగిందికి?'అన్నాడు మృత్యువు స్ఫుటంగా యువకుని ముఖంలోకిచూస్తూ. యువకుడు చెప్పాడు" మానవుడుగా వున్నపుడు నేను శాశ్వతంగా వుండిపోతా ననుకొని గర్వంతో అమూల్యమైన నాజీవితాన్ని నాశనం చేసుకొన్నా. తాతా! నీవిపుడు చెబుతోంటే నేపోగొట్టుకొన్న అమూల్యమైనరత్నం నాకళ్లయెదుట మెరుస్తోన్నట్లయింది. ఆజ్ఞ యిస్తే త్రుటిలో అపని పూర్తిచేసుకొని నీముందుకొస్తా" "సరే. నిన్ను మళ్లీ మానవలోకానికి పంపుతా. కానీ నువ్వు మళ్లీ చెనుకటివలె ఒక్క క్షణమైనా సంచరిస్తే వెంటనే నిర్దాక్షిణ్యంగా నీ జీవితాన్ని త్రుంచివేస్తా చూడు - నీకే జీవితం శాపాలతో పీటిలో అంటూ కొన్ని జీవిత విధానాలను చూపుతున్నాడు మృత్యువు మొదట కొందరు వ్యాధి పీడితులు కనుపించారు యువకుడికి నాకా జీవితంవద్దన్నాడు. మళ్లీ చూస్తే కొందరు సాహుకార్లూ, జమీందార్లూ ధనరాసులు లెక్కపెట్టుకొంటున్నారు. ఆబ్రతుకూవద్దన్నాడు. ఈసారి ఒక నిరుపేదవాడు కనుపించాడు. అతడు కార్మికుడు. కుటుంబంతో తినతిండికీ, కట్టబట్టకీ అలమటిస్తున్నాడు. తనరక్తాన్ని పీల్చేయజమానిని దీనంగా ప్రార్థిస్తున్నాడు చేరెడు నూకలిప్పించమని గంజికాచుకోవడానికి తాతా! నాకీ బ్రతుకు వద్దన్నాడు యువకుడు అలా ఎన్నోదృశ్యాలు ఆ యువకుని ముందు వుంచబడుతున్నాయి. చివరికి వాటిలో ఒకటి అతన్ని ఆకర్షించింది. కొందరు యువకులు జట్టుగా యేర్పడి మాతృదేశ దాస్యవిముక్తికి పురోగమిస్తున్నారు. మృత్యువునిగూడా జయిస్తాం అంటూ రొమ్ము విరుచుకొని పోడుకొంటూ పురోగమిస్తున్నారు 'చూడు తాతా! నిన్నూ జయిస్తారుట.' అన్నాడు యువకుడు. మృత్యువు గట్టిగా నవ్వాడు, 'అవును నాచల్లని చేయి తాకితే దాకా అంతా అలానే అంటారు. మరుక్షణంలో నాచేతిలో కీలుబొమ్మలౌతారు' అన్నాడు, 'నా కా బ్రతుకే కావాలి నేనూ వారిలో ఒక్కణ్ణై పోవాలి' అన్నాడు యువకుడు. తాత మళ్లీ నవ్వాడు. 'పిచ్చివాడా! వాళ్లెవరో తెలుసా? దేశం కోసం అంటూ సర్వాన్నీ విడచిన ఉన్మాదులు. ఇల్లూ వాకిలీ, భార్యా బిడ్డలూ, సౌఖ్యాలూ అన్నిటినీ త్యజించి భారతమాత విముక్తికి అంటూ నన్ను ఆహ్వానిస్తూంటారు పిచ్చిగా. ఆబ్రతు కెందుకూ నీకు?' అన్నాడు. 'అదేకావాలి. నాకు' అన్నాడుయువకుడు 'సరే నీ యిష్టం' అంటూ వికటాట్టహాసంచేస్తూ ఆయువకుణ్ణి విసిరివేశాడుభూలోకంవైపునకుమృత్యువు. యువకుడు గిరగిరా తిరుగుతూ మళ్లీవాళ్లు మొదట చాటిన నదిలోనే పడిపోయాడు అతని శరీరం మాయమైపోయింది. అంతవాయువుల్లో ఒక జీవాణువైపోయాడు అతడు

కొన్నాళ్లు గడిచిపోయాయి. కాలగర్భంలో - ఒక్క నిరుపేద గుడిసెలో చిక్కి జీర్ణమైపోయే శరీరంతోవున్న తల్లి ప్రసవించింది. మానవుడు మళ్లీ పుట్టాడు. బలహీనమైన ఆ మాతృశిశువును ఒడిలోకి తీసుకొని అతనికి పాలివ్వడానికి తపిస్తోంది. పుట్టినప్పటినుంచీ తల్లిబంధాల్ని త్రెంపాలని తపిస్తున్నాడు మానవుడు. ఇద్దరిదీ ఆవేదనే. ఒకరిబాధ ఒకరికి తెలీదు. ఆమెది తల్లిప్రేమ. అతనిది మాతృభక్తి ఆ ఇరువురి ఆ వేదనలు ఈ ప్రపంచానికి తెలియవు. మాతృదేవిదాస్యాన్నీ, దీనత్వాన్నీ అప్పుడే గుర్తించాడా అన్నట్లు కాళ్లా వేళ్లాబడుతూ కుమిలికుమిలి ఏడుస్తున్నాడు మానవుడు.

బుద్ధవరపు వేంకటరత్నం
బి. ఏ.

పేదరికంతో పిన్నవయసు గడిచిపోయింది మనిషికి. పెద్దవాడై బాగా చదువుకొని ఎన్నో పరీక్షలుప్యాసయ్యాడు. ఇట్టే అందరినీ ఆకర్షిస్తున్నాడు. తనూ, మృత్యువూ తదితరవిషయాలు ఇప్పుడతనికి జ్ఞాపకం లేవు పుట్టిన మరుక్షణంలోనే స్వార్థాన్ని విడిచిపెట్టాడు. తల్లిదండ్రులెంత చెప్పినా పెళ్లిచేసుకోవడానికీ, ఉద్యోగం చెయ్యడానికీ అంగీకరించలేదు. భండు యౌవనం వచ్చేసరికి అతనిలో దేశభక్తి పూర్తిగా ఆవరించింది ఇప్పుడతనికి తల్లిదాస్యాన్ని తొలగించడమే ఆదర్శం మిత్రులతోకలసి ఆ ఆదర్శం వైపు పురోగమిస్తున్నాడు 'మృత్యువును గూడా జయిస్తానం'టూ పాటలుపాడుతూ భారతమాతకు స్వాతంత్ర్యం చేకూర్చడానికి పరప్రభుత్వాన్నెదిర్చి పోరాడుతున్నాడు అతనిది స్వాతంత్ర్యసమరం. అతడు తనను విడిచి వచ్చిన మరుక్షణం నుండీ మృత్యుదేవత అతన్ని వెంటాడుతూనే వున్నాడు. మానవుడుచేసే ప్రతి పనినీ వేయికళ్లతో కనిపెడుతున్నాడు.

తనశాంతిసమరంతో మాతృదేవికి జయపెట్టి విదేశప్రభుత్వాన్ని ప్రతిఘటించాడు భారతీయుడు ప్రభుత్వం అతన్ని ఎన్నోవిధాల ఆకర్షించాలని ప్రయత్నించింది తొలిరోజుల్లో. కాని అతడులొంగలేదు. స్వార్థాన్ని పొందకుండానే పుట్టినవాడికి ఇవన్నీ ఏమి పనిచేస్తాయ్? తరువాత ప్రారంభమయింది భీభత్సం ప్రభుత్వం తుపాకులతో, ఆయుధాలతో అతణ్ణీ, ఆతని ఉద్యమాన్ని ఎదుర్కొంది. ప్రభుత్వం ఎంత ప్రతిఘటించినా అతడు సాత్వికమార్గాన్ని వీడలేదు. సత్యాగ్రహమే ఆతని వజ్రాయుధం ఎన్నో ఏళ్లుగడచినా అతడు దారికిరాలేదు. రోజురోజుకీ ఆతని కష్టాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం ప్రయోగించే దమననీతికి అసమ్మతి తెలుపుతూ నిరశన వ్రతం ఆరంభించాడు మానవుడు.

మానవుని శరీరం కృశించింది వ్యాధి ప్రబలింది. కారాగృహంలో మ్రగ్గిపోతున్నాడు కానీ ఆదర్శంమాత్రం సన్నగిల్లలేదు. కానీ ప్రభుత్వం పెట్టేబాధలు తగ్గలేదు. మృత్యువు తన యువకుడు ఇలా మ్రగ్గిపోవడం సహించలేక పోయాడు. 'రానాయనా!' అంటూ తన విశాలమైన చేతులు చాచాడు యువకుని కౌగలించుకోవడానికి. ధూళధోంతరాళాలను బ్రద్దలు చేస్తూ వచ్చిన ఆ పిలుపు తరుణమానవ హృదయాని కొక బాకుపోటు. 'నేను రాను'అన్నాడు. మృత్యువు చల్లనిచేతులు అతన్ని కౌగలించుకోబోయాయి 'భారతమాతకి జయ్' అంటూ పంతోషంతో ఆనందబాష్పాలు రాలుస్తూ కండ్లు మూశాడు మానవుడు మృత్యువు వికటాట్టహాసం చేశాడొకసారి

మఱునాడు దేశంలో ధైర్యంగల పత్రికలు ఒక దేశభక్తుని ఆత్మవిశాల భారతావనిలో విలీనమైపోయిం'దని ప్రకటించాయి. దేశభక్తునకు, స్వాతంత్ర్యవీరునకు, అమరజీవికి జోహార్లర్పించారు భారతీయులు. ఇదీ భూలోకంలోసంగతి.

మళ్లీ యథాప్రకారం మృత్యువుపువ్వు చేత్తో పట్టుకొని ఇంటికి పోతున్నాడు పువ్వుని ముక్కుదగ్గర వుంకొని గట్టిగా గాలినిపీల్చాడు. ఏమీ పరిమళంలేదు ఆ పువ్వులో. వాసనలేని పువ్వువృథా అనుకొన్నాడు. మళ్లీ ఏదోమంత్రం పలికాడు త్రుటిలో ప్రాణహీనమైన కళేబరం అతనిచేతిలో వుంది. మృత్యువు ఆశ్చర్యపడ్డాడు. వళ్లు కంపించింది 'ఎవరువవ్వు? జయించాలా మృత్యువునికి' అన్నాడు వికటంగానవ్వుతూ 'అంజయించాను 'మానవుడు జయించాడు మృత్యువునే జయించాను. నీచేతిలో వున్నది నాప్రాణవిహీనమైన కట్టె అదే పువ్వు నువ్వదాన్నే పొందగలిగావు నాఆత్మ నాప్రాణం-ఇవే నా జీవితకుసుమానికి పరిమళం అని పవిత్రమైన నా మాతృభూమి భారతవర్షంలో లీనమైనాయి. ఇక నన్ను నీవు జయించలేవు పుడమివున్నన్నాళ్ళూ నేవుండిపోతా' నంటూ మృత్యుదేవతకు నలుమూలలనుండీ మాటలు వినబడ్డాయి.

అవమానంతో కృంగిపోయాడు మృత్యువు మళ్ళీ మానవకళేబరాన్ని 'ఉప్పు' అని ఊదేశాడు. భస్మమైపోయింది ఆశరీరము త్రుటిలో. తనవిశాలమైన చేతులు చాచి ఆయువకుడికోసం భూమండలమంతా గాలిస్తున్నాడు మృత్యువు రాత్రింబవళ్లు తపిస్తూ. సూర్యకాంతిసైనా పట్టుగలదేమోకాని ఆతని ఆత్మను పట్టుటలో లేడు మృత్యువు ఇంతకీ 'మానవుడు జయించాడు ఇదీ శ్లాఘింపవలసిన విషయం.

స్వర్ణవేది

అనగనగా ఒక వూళ్లో ఒక బ్రాహ్మణుడుచ్చాడు. అతడు చాలా బీదవాడు. డబ్బు సంపాదించటాని కత డెన్నోఉపాయాలు చేసి చూశాడు కాని ఒక్కటీ లాభించలేదు. చివరికి ఆత డేదో ఒక గ్రంథంలో చదివాడు, సముద్రం ఒడ్డున స్వర్ణవేది అనే ఒకరాయి దొరుకుతుందని, దానిని ఇనపవస్తువుగాని మరి ఏలోహముక్కకుగాని ముట్టిస్తే అది బంగారమైపోతుందనీ ఆ గ్రంథంలో రాసి వుంది.

ఘన బ్రాహ్మణుడు స్వర్ణవేది ద్వారానైనా ధనవంతుడిని కావాలని ఆలోచించాడు, రోజూ సముద్రతీరానికి వెళ్ళి స్వర్ణవేది కోసం వెదకటం మొదలుపెట్టాడు. మెడలో ఒకచిన్న ఇనపగొలుసును వేసుకుని సముద్రం ఒడ్డున కనిపించిన రాయినల్లా తీసుకొని గొలుసుకు తాకించేవాడు. ఏ రాతితోనైనా ఇనపగొలుసు బంగారపు గొలుసుగా మారితే అదే స్వర్ణవేది అని తెలుస్తుందనీ, అప్పుడు దానిని ఇంటికి తీసుకుపోయి దానితో ఎన్నోబంగారపు వస్తువులను తయారుచెయ్యవచ్చునని, అతని వుద్దేశ్యం.

పాపం ఆ బ్రాహ్మణుడు నెలలతరబడి సముద్ర తీరాన వెదికాడు. ఎన్నో మైళ్లు ప్రయాణం చేశాడు. ఎన్నో రాళ్లు ఇనపగొలుసుకు తాకించి చూచాడు. కాని అది బంగారం కాలేదు. చివ్వరి కతడు పిచ్చివాడయ్యాడు. ప్రపంచపు గొడవే అతని కక్కరలేదు. అతని దృష్టి, మనస్సు అంతా స్వర్ణవేది మీదనే. ఆకలిని, నిద్రనుగూడా మరిచిపోయాడు. ప్రతి రాయినీ తియ్యటం, దాన్ని ఇనపగొలుసుకు తాకించటం, అది బంగారంగా మారిందో లేదో కూడా చూడకుండానే ఆ రాయిని మళ్లీపారెయ్యటం. మళ్లీ ఇంకోరాయితియ్యటం, గొలుసుకు తాకించి పారెయ్యటం—ఇదేవరస. ఇల్లా ఎన్నో సంవత్సరాలు గడిచాయి.

అతడి గుడ్డలు చిరిగిపోయాయి. జుట్టుజడలు కట్టింది. గడ్డం పెరిగింది. నడుంవంగి వళ్లు శుష్కించిపోయింది. అయినా అతడు తన ప్రయత్నాన్ని మానలేదు. అతడు తనుదేనికోసం వెతుకుతున్నాడో కూడా మరిచిపోయాడు. ప్రతి రాయినీ తీసి పారవెయ్యటమే అతని పని.

ఒకరోజున ఒకకుర్రాడు అతని వద్దకువచ్చి "ఏయ్, బూచాడా, నీమెళ్లో ఆ బంగారపు గొలుసు ఎక్కడిదీ?" అని అడిగాడు.

బ్రాహ్మణుడు ఉలిక్కిపడి మెడలో చూసుకున్నాడు. అతడు తన ఇనపగొలుసును చూసుకుని కొన్ని ఏళ్ళయింది. ఇప్పుడది నిజంగా బంగారంగా మారింది. అతడు నిర్ఘాంతపోయాడు. ఎప్పుడో, ఎక్కడో, అతడు తీసిన ఏరాయోదానిని బంగారం చేసింది. అతడు దాన్ని చూసుకోకుండా రాయిని పారవేశాడు. ఆ రాయి నిజంగా స్వర్ణవేది అయివుండాలి. బ్రాహ్మణుడు నిట్టూర్పు విడిచినిటారుగా నుంచుని వెనక్కి చూశాడు. అతడు తనవూరువదలికొన్నివందలమైళ్ళు వచ్చాడు.

మళ్లీ యింకొక నిట్టూర్పువిడిచి, నుదుడిమీది చెమట తుడుచుకుని, బ్రాహ్మణుడు తను పారవేసిన స్వర్ణవేదిని వెదకటంకోసంవచ్చిన త్రోవనే పట్టాడు.

(టాగూరు కథ ననుసరించి)

రు 7,000 వరకు అప్పులు

స్వంత పూచీమీద రు రు 7,000/ల వరకు అప్పులు యివ్వబడును సులభమైన వెంపరి వాయిదాల మీద తీర్చవచ్చును జాబులు యింగ్లీషులో వ్రాయవలెను. పోబా నెం 81. పూనా 1.

కేసరి త్రిరత్నాలు

★ ★ ★

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీల వ్యాధు లన్నింటికి, హిస్టీరియా, తీళ్ళనొప్పులు, నిద్ర లేకపోవడం, అజీర్ణం, మలబద్ధకం, దగ్గు, ఉబ్బసం, తలనొప్పి, నడుంనొప్పి మున్నగువాటికి శ్రీరామ రక్ష.

★

అమృత

రక్తాన్ని పరిశుభ్ర పరచగల
ది వ్యౌషధం

పాండువ్యాధి, అజీర్తి, మలబద్ధకం, బ్రెయిన్-ఫాగ్ అశక్తత, చెమట, జ్ఞాపకశక్తి విహీనత, మందబుద్ధి చర్మరోగాలకు ఇట్టే కుదురుస్తుంది.

★

అర్క

జ్వరరోగ నివారిణి

ఇన్ఫ్లుయెంజా, టైఫాయిడ్, మలేరియా మున్నగు అన్ని రకముల జ్వరములకు దివ్యౌషధం. స్ప్లీన్, లివర్ వ్యాధులకు కూడా శ్రీరామ రక్ష

★ ★ ★

కేటలాగు కొరకు వ్రాయండి

కేసరి కుటీరం
లిమిటెడ్

రాయపేట : : మద్రాసు 14.

Sparkling Teeth & Healthy Gums

నీం టూత్ పేస్టు నువయోగించి తళతళమెరసే పళ్లను ఆరోగ్యవంతము, దృఢమునగు చిగుళ్లను కలిగి వుండండి అడునికమైన ఆరోగ్యవద్ధతులపై శాస్త్రీయముగా తయారుచేసిన ఆదర్శమైన దంతధావన ప్రక్రియ. వేపపుల్లయొక్క క్రిమిసంహారక గుణములు దుర్వాసన పోగొట్టు గుణములు కలిగినది

A Calcutta Chemical Product